ఆది వారం
23-04-2023
సంపుటి - 08,
సంచిక - 303
పేజీలు - 4
వెల రూ. 5/-
Telangana
Andhra Pradesh
CEO & Editor : G. PRUDHVIRAJ

RNI NO: TELTEL/2016/73311

www.samasamajam.in

# సమ సమాజం

SAMA SAMAJAM TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

Published From Hyderabad Circulated by Hyderabad, Rangareddy, Nalgonda, Warangal, Medak, Karimnagar, Kammam, Vishakapatnam, Vijayawada, Ongole

## ఎన్నికలు జరిగితే మళ్లీ

# మోడీదే హవా

2024లో బీజేపీ 338 సీట్లతో అతిపెద్ద పార్టీగా గెలుపు ● ఏపిలో మళ్లీ జగన్‌దే అధికారం ● టైమ్స్ నౌ నవభారత్ సర్వే' వెల్లడి




**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (సమ సమాజం):** దేశంలో ఇప్పటికిప్పుడు లోక్‌సభ ఎన్నికలు జరిగితే ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్డీయే గెలుపు తథ్యమని, మోదీనే మళ్లీ ప్రధాని అవుతారని, ఎన్నికల ముందు ప్రతిపక్ష కూటమి ఏర్పాటైనా మోదీని ఢీకొట్టలేవని 'టైమ్స్ నౌ నవభారత్ సర్వే'తేల్చింది. మోదీ ప్రభుత్వ 2.0 పనితీరుపై 51 శాతం సంతృప్తిగా ఉన్నారని, 2014, 2019కు మించి 2024లో బీజేపీ 338 సీట్లతో అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని తెలిపింది. అయితే, దీనిని కాంగ్రెస్ సహా అన్ని పార్టీలు కొట్టి పారేశాయి. ఎన్నికల్లో ఈసారి మోడీకి అంత సీన్ లేదని కాంగ్రెస్ వ్యాఖ్యానించింది. గత రెండు లోక్‌సభ ఎన్నికల్లో ప్రతిపక్షాల ఐక్యత లేనప్పుడు బీజేపీ సాధించిన సీట్ల కంటే.. 2024లో ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వచ్చే అవకాశాలు పుష్కలంగా ఉన్నప్పటికీ బీజేపీకి అదనంగా సీట్లు ఎలా వస్తాయనే ప్రశ్నలు తలెత్తకమానవు. అందులోనూ త్వరలో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగబోతున్నాయి. ఎన్నికలు ఫలితాలు లోక్‌సభ ఎన్నికలపై పడే అవకాశాలు కూడా ఉంటాయి. ఇదే సమయంలో, దక్షిణాదిలో బీజేపీ బలహీనంగా ఉండటం, ఇటీవల మహారాష్ట్ర, కర్ణాటకలో అధికారాన్ని చేజిక్కించుకున్న తీరు, యూపీలో ఎన్‌కౌంటర్లు వంటివి ఆ పార్టీ ఓటు బ్యాంకుకు ఏమేరకు ఉపకరిస్తాయనేవి ఇప్పటికిప్పుడు తేల్చిచెప్పడం కూడా కష్టం. ఇప్పటికిప్పుడు లోక్‌సభకు ఎన్నికలు వస్తే 292 నుంచి 338 సీట్లతో బీజేపీ అతిపెద్ద పార్టీగా అవతరిస్తుందని సర్వే తేల్చింది. కాంగ్రెస్‌కు 106 నుంచి 144, టీఎంసీకి పశ్చిమబెంగాల్‌లో 20 నుంచి 22, ఒడిశాలో బీజేడీకి 11 నుంచి 13 స్థానాలు దక్కుతాయని, ఇతరులకు 50 నుంచి 80 సీట్లు వస్తాయని తెలిపింది. మోదీ 2014లో అధికారంలోకి వచ్చినప్పుడు బీజేపీకి 282 స్థానాలు దక్కాయి. 2019లో 303 సీట్లలో కమలనాథులు గెలిచారు. 2024లో సొంతంగా బీజేపీకి 338 సీట్లు వరకూ వస్తాయని సర్వే చెబుతోంది. బీజేపీకి ఓట్ల పరంగా 38.2 శాతం, కాంగ్రెస్‌కు 28.7 శాతం, ఇతరులకు 33.1 శాతం ఓట్ల వస్తాయని అంచనా వేసింది. ప్రధానిగా మోదీకి అనుకూలంగా 64 శాతం మంది ఓటు వేయగా, రాహుల్‌కు 13 శాతం ఓట్లు వచ్చాయి, తర్వాత స్థానంలో మమతా బెనర్జీ, అరవింద్ కేజ్రీవాల్, నితీష్, కేసీఆర్ నిలుస్తారని తెలిపింది. 2024లోపు ప్రతిపక్షాలు ఏకతాటిపైకి వస్తాయని 31 శాతం ప్రజలు, రారని 26 శాతం మంది, ఎన్నికల తర్వాత పొత్తు ఉంటుందని మరో 26 శాతం తేల్చారు. మోదీ మొదటి ఐదేళ్ల పాలనలో కంటే మోదీ ప్రభుత్వ 2.0 పని తీరు పట్ల 51 శాతం ప్రజలు అంసంతృప్తిగా ఉన్నారని సర్వే చెబుతోంది.

3వ పేజీలో...

## ఇస్రో మరో

# ఘన విజయం

### పీఎస్‌ఎల్వీ-సీ55 రాకెట్ ప్రయోగం విజయవంతం




**తిరుపతి, ఏప్రిల్ 22 (సమ సమాజం):** ఇస్రో పీఎస్‌ఎల్వీ-సీ55 రాకెట్ ప్రయోగం విజయవంతమైంది. తిరుపతి జిల్లా షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి శనివారం మధ్యాహ్నం 2:20 గంటలకు పీఎస్‌ఎల్వీ-సీ55 రాకెట్‌ను ప్రయోగించారు. సింగపూర్ కు చెందిన 741 కిలోల టెలియోస్-2 శాటిలైట్‌తో పాటు.. 16 కిలోల లూమ్‌లైట్-4 ఉపగ్రహాన్ని ఇస్రో రోదసిలోకి పంపారు. షార్‌లోని మొదటి ప్రయోగ వేదిక నుంచి రాకెట్ ప్రయోగించారు. శుక్రవారం ఉదయం సూళ్లూరుపేటలోని చెంగాళమ్మ ఆలయంలో రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ ప్రత్యేక పూజలు చేశారు. శనివారం సరిగ్గా మధ్యాహ్నం 2:20 గంటలకు పీఎస్‌ఎల్వీ-సీ55 రాకెట్‌ను రోదసిలోకి పంపారు. ఏడాదికి 12 రాకెట్ ప్రయోగాలు చేపట్టాలని లక్ష్యంగా పెట్టుకున్నామని ఇస్రో ఛైర్మన్ ఎస్ సోమనాథ్ తెలిపిన విషయం తెలిసిందే. ఈ ఏడాది ఇస్రోకిది తొలి పీఎస్‌ఎల్వీ ప్రయోగం కాగా.. ఈ సిరీస్‌లో 57వ ప్రయోగమని చెప్పారు. వాణిజ్య రంగ ప్రయోగాల్లో ఇది ఐదోదని పేర్కొన్నారు. ఈ ప్రయోగానంతరం జీఎస్‌ఎల్వీ రాకెట్ ద్వారా నావికా ఉపగ్రహ ప్రయోగం ఉంటుందని, ఆ తర్వాత కీలకమైన చంద్రయాన్-3, ఆదిత్య-ఎల్1 ప్రయోగాలు కూడా ఉంటాయని వెల్లడించారు. ఇకపై

3వ పేజీలో...

## మళ్లీ కరోనా డేంజర్ బెల్స్!

- పెరుగుతున్న రోజువారీ కేసులు
- తాజాగా 12వేకు పైగా కేసులు నమోదు
- మరో 42మంది మృత్యువాత



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (సమ సమాజం):** కరోనా మహమ్మారి పూర్తిగా అంతం కాలేదని మరోమారు పెరుగుతున్న కేసులు స్పష్టం చేస్తున్నాయి. ఇంతకాలం థర్డ్‌వేవ్ ముగియడంతో ఇక మరో వేవ్ ఉండదని అంతా భావించారు. కానీ తాజాగా పెరుగు తున్న కేసులు, మరణాలు ఆందోళన

## రాష్ట్రంలో ఘనంగా రంజాన్ వేడుకులు



- మసీదులు, ఈద్గాల్లో ప్రత్యేక ప్రార్థనలు
- అభినందనలు తెలుపుకున్న ముస్లిం సోదరులు
- హోమంత్రి నివాసంలో రంజాన్ వేడుకల్లో సిఎం కెసిఆర్
- పలు జిల్లాల్లో ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రులు

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (సమ సమాజం):** రాష్ట్రంలో రంజాన్ వేడుకులు ఘనంగా జరిగాయి. ముస్లింలు ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. మసీదులు, ఈద్గాల్లో ఉదయం నుంచే ప్రార్థనలు జరిగాయి. ఇందుకోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. సిఎం కెసిఆర్ సహా మంత్రులు వారికి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రంలో రంజాన్ వేడుకలు ఘనంగా నిర్వహించారు. చార్మినార్, మక్కా మసీదు, మీరాలం ఈద్గాతోపాటు రాష్ట్రంలోని మసీదులు, దర్గాల్లో ముస్లిం సోదరులు ప్రత్యేక ప్రార్థనలు చేశారు. దీంతో అధ్యాత్మిక వాతావరణం వెల్లవిరిసింది. ముస్లిం సోదరులు ఒకరికొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ పర్వదినం పురస్కరించుకుని రాష్ట్ర హోంమంత్రి మహమూద్ అలీ ఇంటికి సీఎం కేసీఆర్ వెళ్లారు. హోం మంత్రి నివాసంలో ముఖ్యమంత్రి కేసీఆర్ రంజాన్ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా హోంమంత్రి కుటుంబ సభ్యులకు కేసీఆర్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రంజాన్ విందులో పాల్గొన్నారు. రంజాన్ వేడుకలు రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా నిర్వహించారు. ఆయా జిల్లా కేంద్రాల్లో మంత్రులు రంజాన్ వేడుకల్లో పాల్గొని ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. అన్ని

3వ పేజీలో...



## రేవంత్, ఈటెల మధ్య రాజకీయ సవాళ్లు

- ఇద్దరిదీ తప్పేనన్న విజయశాంతి
- ఈటెలపై గౌరవం పోయిందన్న అద్దంకి
- ఇద్దరి మధ్యా లెక్కల పంచాయితీ ఉందన్న పాడి కౌశిక్ రెడ్డి

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (సమ సమాజం):** టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి , బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ మధ్య మాటల యుద్ధంలో రాజకీయ సవాళ్లు మొదలయ్యాయి. ఈటెల తీరును కాంగ్రెస్, బిఆర్ఎస్ శ్రేణులు దుయ్యబడుతున్నాయి. మునుగోడు ఎన్నికల్లో కాంగ్రెస్‌కు కేసీఆర్ రూ. 25కోట్లు ఇచ్చారని ఈటల ఆరోపించగా.. ఈటల వ్యాఖ్యలపై రేవంత్ సవాల్ విసిరారు. బీజేపీ ఎమ్మెల్యే చేసిన వ్యాఖ్యలు అబద్ధమని.. దీనిపై భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద తడిబట్టలతో ప్రమాణానికి సిద్ధమని టీపీసీసీ చీఫ్ సవాల్ విసిరారు. ఇదిలా ఉండగా... రేవంత్, ఈటల మధ్య జరుగుతున్న వార్‌పై బీజేపీ జాతీయ కార్యవర్గ సభ్యురాలు విజయశాంతి సోషల్ మీడియా వేదికగా స్పందిస్తూ ఇద్దరు నేతలకు చురకలంటించారు. నిరంతర తెలంగాణ ఉద్యమకారిణిగా ప్రజల అభిప్రాయం చెప్పడం ఈ సందర్భంలో తన బాధ్యతన్నారు. బీఆర్ఎస్‌తో పోరాడే తమ్ముళ్లు రేవంత్, ఈటల తమ దాడిని ఒకరిపై ఒకరు చేసుకోవడం సరికాదని తెలిపారు. ఎవరి ధోరణిలో

3వ పేజీలో...

## 24నుంచి రెండు రోజులపాటు కేరళలో మోడీ పర్యటన

- రాష్ట్రానికి వస్తే ప్రధాని మోడీని చంపేస్తాం
- బిజెపి కార్యాలయానికి బెదరింపు లేఖ
- అప్రమత్తం అయిన పోలీసులు..దర్యాప్తు



**తిరువనంతపురం, ఏప్రిల్ 22 (సమ సమాజం):** ప్రధాని మోడీని చంపేస్తామంటూ వచ్చిన బెదిరింపు లేఖ దేశ వ్యాప్తంగా కలకలం రేపుతోంది.మోడీకి బెదిరింపు లేఖ రావడంతో కేరళ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఏప్రిల్ 24వ తేదీన ప్రధాని నరేంద్ర మోడీ కేరళలో పర్యటించబోతున్నారు. అయితే తమ రాష్ట్రానికి మోడీ వస్తే ఆత్మాహుతి దాడులకు పాల్పడుతామంటూ కేరళ రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి దుండగులు మలయాళంలో లేఖ రాశారు. ఎర్నాకులం వాసి జానీ నడుముత్తమిల్ పేరుతో ఈ లేఖ రావడం గమనార్హం. లేఖ ఎక్కడి నుంచి వచ్చిందనే దానిపై దర్యాప్తు చేస్తున్నారు. మరోవైపు ఈ లేఖలో పేరున్న వ్యక్తిని పోలీసులు పట్టుకున్నారు. అయితే మోడీకి తన పేరుతో ఎవరో పంపారని తాను మాత్రం ఎలాంటి లేఖ రాయలేదని సదరు వ్యక్తి స్పష్టం చేశాడు. ఈ క్రమంలో

3వ పేజీలో...

## మంత్రి కేటీఆర్‌కు మరో ఇన్విటేషన్

### దుబాయ్‌ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ షోకు ఆహ్వానం



**హైదరాబాద్,ఏప్రిల్ 22 (సమ సమాజం):** రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక అంతర్జాతీయ ఆహ్వానం లభించింది. దుబాయ్‌లో జరిగే ప్రపంచ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ షోకు ముఖ్య అతిథిగా హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానం పంపించారు. జూన్ 7, 8వ తేదీల్లో దుబాయ్‌లోని జుమేరా ఎమిరేట్స్ టవర్ వేదికగా జరగనుంది. మంత్రి కేటీఆర్ సారథ్యంలో తెలంగాణ అద్భుతమైన పురోగతిని, ఐటీ, ఐటీ అనుబంధ రంగాల్లో సాధించిందని, ఇలాంటి నాయకులు తమ సమావేశంలో పాల్గొనడం వలన సమావేశానికి ఎంతో విలువ చేకూరుతుందని నిర్వాహకులు మంత్రి కేటీఆర్‌కు పంపిన ఆహ్వానంలో పేర్కొన్నారు. దుబాయ్‌లో జరిగే ఈ సమావేశంలో ప్రభుత్వ ప్రతినిధులతో పాటు ఆరోగ్య రంగం, రిటైల్ రంగం, మ్యానుఫ్యాక్చరింగ్, బ్యాంకింగ్ ఫైనాన్స్, రియల్ ఎస్టేట్, రవాణా వంటి అనేక రంగాలకు చెందిన కంపెనీల ప్రతినిధులు పాల్గొంటారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో ఇప్పటికే విజయవంతమైన అనుభవాలను, వాటి ఫలితాలను ఈ సమావేశంలో ప్రదర్శించనున్నారు. దుబాయ్‌కి అత్యంత కీలకమైన ఈ రంగాల్లో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా కలిగే ప్రయోజనాలను ప్రాథమికంగా చర్చించడంతోపాటు, వివిధ దేశాల నుంచి పాల్గొంటున్న ప్రతినిధులు

3వ పేజీలో...

## నేడు చేవెళ్లలో బిజెపి భారీ బహిరంగసభ

- చేరికలే లక్ష్యంగా నేతల కసరత్తు
- భారీగా జనసమీకరణపై నేతల దృష్టి
- అమిత్ షా సభ కావడంతో ప్రతిష్టాత్మకంగా తీసుకున్న బిజెపి



3వ పేజీలో...

**హైదరాబాద్, ఏప్రిల్ 22 (సమ సమాజం):** తెలంగాణలో అసెంబ్లీ ఎన్నికలకు మరో ఆరునెలల సమయం ఉంది. ఎన్నికల సంఘం

## సంపాదకీయం

# గంగా పుష్కర మహోత్సవం !

గంగాస్నానం పరమపవిత్రం.శివుడి జటాజూటం నుంచి భువికి చేరిన గంగమ్మ పరమపావనీయమైన నది. అందులో స్నానమాచరిస్తే...సర్వపాపాలు పోతాయన్న నానుడి. శతాబ్దాలుగా ఇదే విశ్వాసంతో భక్తులు గంగా స్నానం ఆచరిస్తున్నారు. హిందువులు పవిత్రంగా భావించే జీవనది గంగానది. పరమపావనిగా పిలిచే ఆ నదీజలాల్లో ఒక్కసారి స్నానమాచరిస్తే సర్వ పాపాలు పోతాయని భక్తుల విశ్వాసం. అటువంటి గంగానది పుష్కరాలు శనివారం మొదలయ్యాయి. 12 ఏండ్లకు ఒకసారి వచ్చే ఈ పుష్కర పర్వంలో లక్షలాది మంది హిందువుల భక్తిశ్రద్ధలతో గంగానదిలో పుణ్యస్నానాలు ఆచరిస్తారు. గంగా పుష్కరాలుఏప్రిల్ 22 నుండి ప్రారంభమై మే 3న ముగుస్తాయి. బృహస్పతి మేషరాశిలో ప్రవేశించడంతో గంగా పుష్కరాలు ప్రారంభ మయ్యాయి. ప్రాణికోటి సమస్తం మనుగడకు ఆధారం జలం. జలం పుట్టిన తరువాతే జీవకోటి ఉద్భవించిం ది. జలాధారాల వెంటనే తొలుత నాగరీకత విస్తరించింది. అలాంటి జలాన్ని దేవత రూపాలనిచ్చి తల్లిగా ఆరాధించడం హిందూ సంప్రదాయం. అలాగే నదీ స్నానాలు, కోనేటి స్నానాలు, సముద్ర స్నానాలు, మాగ స్నానాలు , మంగళ స్నానాలు అని హిందూ సాంప్రదాయం నీటితో ముడి పడి ఉంది. అలాగే తీర్ధయాత్రలు అని పుణ్యక్షేత్రాల దర్శనం కూడా నీటితో ముడిపడి ఉంది. శ్రాద్ధకర్మలు, పిండ ప్రదానాలు, తర్పణాలు కూడా జలంతో ముడిపడినవే.నదీతీరంలో పితృకర్మలాచరించడం మోక్షదాయకమని పెద్దలు చెప్తారు. పితరులను ఉద్ధరించడానికి భాగీరథుడు గంగానదిని భూమికి తీసుకు వచ్చాడని పురాణాలు చెప్తున్నాయి. తిలోదకాలు ఇచ్చామంటే స్వస్తి వాచకం చెప్పడమని లోకోక్తి. నదీ స్నానాలలో పూష్కర స్నానం పుణ్య ప్రదమని హిందువుల విశ్వాసం. తైత్తరీయ ఉపనిషత్తు బ్రహ్మ నుండి ఆకాశం, ఆకాశం నుండి వాయువు, వాయువు నుండి జలం, జలంనుండి భూమి, భూమి నుండి ఔషధులు, ఔషధుల నుండి అన్నం, అన్నం నుండి జీవుడు పుట్టాయని వివరిస్తుంది .ఇలా జీవరాశులకు ప్రధానమైన జలం స్నానం ప్రాముఖ్యతను గుర్తుచేసేవే పుష్కరాలు. గంగా పుష్కరం ప్రతి పన్నెండు సంవత్సరాలకు ఒకసారి జరుపుకునే పరమ పవిత్రమైన పండుగ. బృహస్పతి మేషరాశిలో ప్రవేశించినప్పుడు గంగా పుష్కరం మొదలవుతుంది, బృహస్పతి పన్నెండో రాశి అయిన మీనంలో ప్రవేశించినప్పుడు గంగా పుష్కరం పూర్తి అవుతుంది. పుష్కరకాలం సాధారణంగా ఒక సంవత్సరం పాటు ఉంటుంది. అయితే పుష్కరకాలంలోని మొదటి పన్నెండు రోజులను ఆది పుష్కరము అని, చివరి పన్నెండు రోజులను అంత్య పుష్కరము అని వ్యవహరిస్తారు. ఈ మొదటి, చివరి పన్నెండు రోజులు మరింత ప్రత్యేకమైనవి. బృహస్పతి మేషరాశిలో ప్రవేశించినప్పటి నుంచి 12 రోజుల పాటు గంగా నదికి పుష్కరుడు సకలదేవతలతో కలిసి వచ్చి ఉంటాడని ఈ పన్నెండు రోజూలలో గంగా నదిలో స్నానం చేయటం వలన సకల తీర్థాలలో స్నానం చేసిన ఫలితం దక్కుతుందని భారతీయులు ముఖ్యంగా హిందువుల విశ్వాసం. ఈ కారణంగా గంగా నదిలో అనేక మంది భక్తులు పుణ్య స్నానాలు ఆచరించి పితృతర్పణాలు వదులుతారు. ఒకప్పుడు విశ్వమొత్తం నీరే ఉండేది. మరో వస్తువుకి తావులేదు. అంతటా ఉన్న పరమేశ్వరుడు సాకారంగా కనిపించాలి అనుకున్నాడు. అప్పటికి సృష్టిలో రుషులు లేవు, మునులు లేరు, బ్రహ్మ లేడు. అప్పుడు కొంత భాగాన్ని సృష్టించి విష్ణువును తలుచుకుని విష్ణువును ఇక్కడి నుంచి సృష్టిచేయి అని చెప్పాడు. విష్ణువు సృష్టి కార్యంకోసం తపస్సు చేస్తున్నాడు. విష్ణువు తపస్సు వల్ల పాదాల నుంచి గంగాదేవి పుట్టింది. సృష్టించిన కొద్ది భాగాన్ని కప్పేస్తోంది. అప్పుడు ఈశ్వరుడు చూసి త్రిశూలంతో ఆ భాగాన్ని పైకి తీశాడు. ఆ త్రిశూలం నాటిన భాగం కాబట్టి కాశీగా పిలుస్తారు. కాశిక అంటే త్రిశూలం... కాశిక తీసినది కాబట్టి కాశిగా పిలుస్తారు. అంటే సృష్టిలో

మొదట పుట్టిన భాగమే కాశీ. ఆ తర్వాత విష్ణువు నాభికమలం నుంచి బ్రహ్మ ఉద్భవించాడు. బ్రహ్మ ద్వారా ఈ సృష్టి అంతా మొదలైంది. త్రిశూలంపై శివుడు సృష్టించిన భాగంలో కూర్చునే బ్రహ్మదేవుడు భూమినీ సృష్టించాడు. దేవతలు, రుషుల విన్నపం మేరకు శివుడు త్రిశూలం మీద ఉన్న భూఖండాన్ని అలాగే దించి నేలమీద నిలబెట్టాడనీ అదే కాశీ పట్టణమనీ శివపురాణం పేర్కొంటోంది. అందుకే బ్రహ్మదేవుడి సృష్టి ప్రళయకాలంలో నశించినా కాశీపట్టణం మాత్రం చెక్కుచెదరదట. అంతేకాదు, దీన్ని మనిషిని విశ్వంలో ఐక్యం చేసే నగరంగానూ చెబుతారు. అందుకే అక్కడికి వెళ్లినవాళ్లకి తిరిగి రావాలనిపించదు. అందుకే కాశీలో ప్రవహించే గంగానదికి అంతగా పరమపవిత్రత చేకూరింది. కాశీకి అంతే పవిత్ర దక్కింది.


గంగానది ప్రవహించే ప్రతిచోటా ఈ పుష్కరాలు జరుగుతాయి. అయితే, గంగోత్రి, రుషికేశ్, హరిద్వార్, వారణాసి, ప్రయాగరాజ్‌లో కన్నుల పండుగగా ఉత్సవాలు సాగుతాయి. గంగా పుష్కరాలు అంటే అందరికీ గుర్తొచ్చేది కాశీనే. భక్తులంతా కాశీ వెళ్లడానికే మొగ్గుచూపుతారు. ఇక్కడే త్రిమూర్తులైన బ్రహ్మ, విష్ణు, మహేశ్వరులు నివసిస్తారని భారతీయుల నమ్మకం. అంతేకాదు, గంగానదిని అత్యంత పవిత్రంగా భావిస్తారు భారతీయులు. గతించిన తమ ఆత్మీయులకు గంగా జలాల్లో పిండప్రదానం చేస్తే ముక్తి లభిస్తుందని నమ్ముతారు. అందుకే, గంగా పుష్కరాలు భారతీయులకు ఎంతో ప్రత్యేకం. తెలుగు ప్రజల కోసం కాశీలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈనెల 29న వారణాసిలోని గంగా ఘాట్ దగ్గర జరిగే తెలుగు సంగమంలో ప్రధాని నరేంద్ర మోదీ పాల్గొనున్నారు.

# ఆర్డినెన్స్ ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ అడ్డుకోండి

**మేకిన్ ఇండియా సంకల్పాన్ని దెబ్బతీయవద్దు**

**రోణరంగంలో ప్రైవేటీకరణ సరికాదు**

**కేంద్రమంత్రి రాజ్‌నాథ్‌కు హరీష్ రావు లేఖ**



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (సమ సమాజం):** దేశ రక్షణరంగంలో కీలక పాత్ర పోషిస్తున్న మెదక్ సహా ఇతర ఆర్డినెన్స్ ఫ్యాక్టరీలను ప్రైవేటు పరం చేయవద్దని రాష్ట్ర ఆర్థిక, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీష్ రావు కేంద్రాన్ని డిమాండ్ చేశారు. దేశ భద్రత, 74 వేల మంది ఉద్యోగులను దృష్టిలో ఉంచుకొని వెంటనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్‌కు మంత్రి హరీష్ రావు లేఖ రాశారు.ఫెన్స్ రంగంలో ఉన్న ఏడు ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటీకరించడం ద్వారా ఆయా సంస్థల మధ్య పోటీ నెలకొంటుంది. దీంతో నూతన ఆయుధాల అభివృద్ధి నిలిచిపోతుంది. ఇది మేకిన్ ఇండియా స్ఫూర్తిని దెబ్బతీస్తుంది. మెదక్‌లోని ఆర్డినెన్స్ ఫ్యాక్టరీకి, సిబ్బందికి గత ఆర్థిక సంవత్సరంలో కావాల్సినంత పని ఉండేది. దాదాపు రూ.930 కోట్ల ఆర్డర్లను సమయానికి పూర్తి చేశారు. సంస్థ సిబ్బంది ఎలాంటి సవాళ్లనైనా స్వీకరించేందుకు సిద్ధంగా ఉన్నారు. కానీ ప్రస్తుత సిక్ ఇండస్ట్రీగా ప్రకటిస్తారని కార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇదే జరిగితే ప్రత్యక్షంగా 2500 మంది ఉద్యోగులు, పరోక్షంగా 5000 మంది ఉపాధి దెబ్బతింటుంది. మొత్తంగా సుమారు 25వేల మంది భవిష్యత్తు అంధకారంలో పడుతుంది. ఈ నేపథ్యంలో ఆయుధ కర్మాగార తెలంగాణ ఉద్యోగుల సమాఖ్య ప్రతినిధులు నా దగ్గరికి వచ్చి ప్రైవేటైజేషన్‌ను అడ్డుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆరు డిమాండ్లను నా ద్వారా మీ ముందు ఉంచుతున్నారు. మూడు రైతు చట్టాల మాదిరిగానే డిఫెన్స్ రంగా సంస్థల ప్రైవేటీకరణ నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలన్నారు. వీటిని పరిగణలోకి తీసుకొని ప్రభుత్వ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు తన లేఖలో పేర్కొన్నారు.

# ఓటుకు నోటులో దొరికావా లేదా?

**ఈటెలకు మద్దతుగా రేవంత్‌పై డికె విమర్శలు**



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (సమ సమాజం):** మునుగోడు ఉపఎన్నికలకు సంబంధించి బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు తీవ్రస్థాయిలో విరుచుకుపడుతున్నారు. చార్మినార్ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆలయం వద్ద ప్రమాణం చేద్దాం రా అంటూ ఈటలకు రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. ఈ క్రమంలో ఈటలకు బీజేపీ నేత డీకే అరుణ మద్దుతుగా నిలుస్తూ రేవంత్‌పై మండిపడ్డారు. ఓటుకు నోటు కేసులో తన ప్రమేయం లేదని ప్రమాణం చేస్తావా రేవంత్ అంటూ సవాల్ విసిరారు. తన ప్రమేయం లేకుంటే రేవంత్ రెడ్డి భుజాలు ఎందుకు తడుముకుంటున్నారని ప్రశ్నించారు. మునుగోడు లో కాంగ్రెస్‌కు బీఆర్ఎస్ వంద శాతం ఆర్థిక సాయం చేసిందని ఆరోపించారు. ఈటల రాజేందర్‌పై రేవంత్ కామెంట్స్‌ను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. కాంగ్రెస్‌ను విమర్శిస్తే.. బీఆర్ఎస్ నేతలు ఎందుకు స్పందిస్తున్నారో చెప్పాలన్నారు. ఎన్నికల ముందా.. తర్వాత అనేది కాదు.. కాంగ్రెస్, బీఆర్ఎస్ కలిసేది పక్కా అని స్పష్టం చేశారు. రేవంత్ రెడ్డి ఇష్టానుసారం మట్లాడితే బీజేపీ చూస్తూ ఊరుకోదని డీకే అరుణ హెచ్చరించారు.

# ఈటెల రాజకీయ వ్యభిచారిగా మిగిలిపోతారు

**కాంగ్రెస్ బలంతో బిజెపిలో భయం పట్టుకుంది**

**25కోట్ల ముడుపుల వ్యాఖ్యలపై మండిపడ్డ అద్దంకి**



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (సమ సమాజం):** మునుగోడు ఉపఎన్నికలో కేసీఆర్ నుంచి కాంగ్రెస్‌కు రూ.25 కోట్లు ముట్టాయంటూ బీజేపీ ఎమ్మెల్యే ఈటల రాజేందర్ చేసిన వ్యాఖ్యలు పెను దుమారాన్ని రేపుతున్నాయి. ఈటల చేసిన వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికే ఈ వ్యాఖ్యలపై భాగ్యలక్ష్మి అమ్మవారి వద్ద ప్రమాణానికి రావాలంటూ రేవంత్ సవాల్ విసరగా... ఈటల భాగ్యలక్ష్మి టెంపుల్‌కు రాకుంటే రాజకీయ వ్యభిచారిగా మిగిలిపోతారంటూ ఈటెలకు టీ.పీసీసీ అధికార ప్రతినిధి అద్దంకి దయాకర్ విమర్శలు గుప్పించారు. అద్దంకి దయాకర్ శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కాంగ్రెస్ బలపడుతుందనే భయం బీజేపీ నేతల్లో కనిపిస్తోందన్నారు. విపక్షాలు ఏకమయ్యి పోరాడాల్సిన పరిస్థితి నుంచి విచ్ఛినం అయ్యే పరిస్థితి తీసుకొచ్చారని మండిపడ్డారు. ఈటల అవగాహన లేమితో, ఫ్రస్టేషన్‌తో చేసిన వ్యాఖ్యలు అనుకోవాలో అర్థం కావడం లేదన్నారు. చేరికలు లేకనే ఈటల ఫ్రస్టేషన్ అవుతున్నారని అన్నారు. ధాంబికాలు చెప్పుకుని ఈటల బీజేపీలో చేరారని.. రూ.18 వేల కోట్లు పెట్టి రాజగోపాల్ రెడ్డిని కొన్నారని విమర్శించారు. ఈటల ఆరోపణలు నిజమైతే.. రేవంత్ రెడ్డి సవాల్‌ను స్వీకరించాలన్నారు. దమ్ముంటే ఈటల భాగ్యలక్ష్మి ఆలయం వద్దకు వచ్చి ప్రమాణం చేయాలని మరోసారి కాంగ్రెస్ నేత సవాల్ చేశారు. బుల్డోజర్ పెట్టి లేపినా బీజేపీ లేవదని యెద్దేవా చేశారు. మోడీ, అమిత్ షా దగ్గర మార్కులు కొట్టేందుకే ఈటల ఇలాంటి ఆరోపణలు చేస్తున్నారని మండిపడ్డారు. చర్చ కోసం ఈటల తాపత్రయ పడుతున్నారన్నారు. బీజేపీని లేపడానికి కేసీఆర్ పనిగట్టుకుని పనిచేస్తున్నారని విమర్శించారు. ఓట్లు చీల్చేందుకు కేసీఆర్ బీజేపీకి హైప్ ఇస్తున్నారని ఆరోపించారు. బీజేపీకి చిత్తశుద్ధి ఉంటే బీఆర్ఎస్‌పై పోరాడాలన్నారు. సహారా కుంభకోణంలో కేసీఆర్‌పై ఎందుకు కేసు కొట్టేసారని ప్రశ్నించారు. మిషన్ కాకతీయ, మిషన్ భగీరథలో జరిగిన అవినీతిపై బీజేపీ స్టాండ్ ఏంటని నిలదీశారు. 18 వేల కోట్లు వచ్చాయని రాజగోపాల్ రెడ్డి తానే స్వయంగా చెప్పారన్నారు. ఏలేటి మహేశ్వర్ రెడ్డిని బీజేపీ ఎందుకు తీసుకుందని అడిగారు. కర్ణాటకలో జేడీఎస్, ఎంఐఎం కలయిక వెనక బీజేపీ, బీఆర్ఎస్ ఉందని ఆరోపించారు. ఈటల ఛీపెస్ట్ పొలిటీషియన్ అంటూ వ్యాఖ్యలు చేశారు. కాంగ్రెస్‌లో చేరేందుకు రేవంత్ రెడ్డితో ఈటల సంప్రదింపులు జరిపారని చెప్పుకొచ్చారు. వ్యాపారాలు కాపాడుకోవడానికి ఈటల బీజేపీలోకి పోయారని విమర్శించారు. బీజేపీలోకి పోయేలా చేసిన వ్యక్తి ఈటలను ఇప్పుడు ఏం చేస్తున్నాడో అర్థం చేసుకోవాలన్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి కాంగ్రెస్‌లోనే ఉంటారని స్పష్టం చేశారు. కోమటిరెడ్డి వెంకట్ రెడ్డిని రాజగోపాల్ రెడ్డి అప్రతిష్ట పాలు చేస్తున్నారని అద్దంకి దయాకర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు.

# ఆచార్య రవ్వా శ్రీహరి కన్నుమూత



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (సమ సమాజం):** సుప్రసిద్ధ సాహితీవేత్త, సంస్కృత విద్యావేత్త హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ తెలుగు శాఖ పూర్వ అధ్యక్షులు, ద్రావిడ యూనివర్సిటీ మాజీ వీసీ ఆచార్య రవ్వా శ్రీహరి శుక్రవారం రాత్రి కన్నుమూశారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న రవ్వా శ్రీహరి రాత్రి కన్నుమూసినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. రవ్వా శ్రీహరి మృతిపట్ల పలువురు సాహితీవేత్తలు, రచయితలు సంతాపం ప్రకటించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన మరణం సంస్కృతాంధ్ర భాషలకు తీరని లోటు అని సాహితీవేత్తలు పేర్కొన్నారు.

# సమర్థంగా పనిచేస్తున్న పంజాబ్ ప్రభుత్వం

**ఖలిస్థాన్ నేత అమృతపాల్ విషయంలో కట్టుదిట్టమైన చర్యలు ● కేంద్రం కూడా సహకరిస్తోందన్న హోంమత్రి అమిత్ షా**



**న్యూఢిల్లీ, ఏప్రిల్ 22 (సమ సమాజం):** ఆమ్ ఆద్మీ పార్టీ నేతృత్వంలోని పంజాబ్ ప్రభుత్వంపై కేంద్ర హోం మంత్రి అమిత్ షా ప్రశంసలు కురిపించారు. ఖలిస్థాన్ సానుభూతిపరుడు, వారిస్ పంజాబ్ దే చీఫ్ అమృత్‌పాల్ సింగ్‌పైనా, ఆ సంస్థపైనా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నందుకు ప్రశంసించారు. ఇటీవలే అస్సాం ముఖ్యమంత్రి, బీజేపీ నేత హిమంత బిశ్వ శర్మ కూడా ఇదే విషయంలో పంజాబ్ ముఖ్యమంత్రి, ఆమ్ ఆద్మీ పార్టీ నేత భగవంత్ మాన్ ను ప్రశంసించిన సంగతి తెలిసిందే. ఇండియా టుడే' నిర్వహించిన కర్ణాటక రౌండ్‌టేబుల్, 2023లో శనివారం అమిత్ షా మాట్లాడుతూ, అమృత్‌పాల్ సింగ్‌పైనా, ఆయన నడుపుతున్న సంస్థపైనా పంజాబ్ ప్రభుత్వం చేపడుతున్న చర్యల పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. ఆ రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తోందన్నారు. పంజాబ్‌లో ఖలిస్థానీ భావాల ప్రభావం లేదన్నారు. పరిస్థితిని తాము చాలా నిశితంగా పరిశీలిస్తున్నామని తెలిపారు. భారత దేశ ఐక్యత, సార్వభౌమాధికారాలపై ఎవరూ దాడి చేయలేరన్నారు. పాల్ అరెస్ట్ ఎప్పుడో ఒకప్పుడు జరగవచ్చునని చెప్పారు. గతంలో ఆయన స్వేచ్ఛగా సంచరించగలిగేవాడని, ఇప్పుడు తన కార్యకలాపాలను నిర్వహించలేకపోతున్నాడని చెప్పారు.ఇండియన్ హై కమిషన్ కార్యాలయాలపై దాడులు జరిగితే ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని ప్రభుత్వం (ఔజీస।నిటసజీ ఓనీటతి ఐనీల।సనిప।నిబి) సహించబోదని చెప్పారు. భారత దేశానికి వ్యతిరేకం గా విదేశీ గడ్డపై నుంచి కుట్ర జరిగినపుడు దర్యాప్తు చేసే సమర్థత ఎన్ఐఏకు ఉందని, ఆ సంస్థను ఆ స్థాయిలో అభివృద్ధి చేశామని చెప్పారు. లండన్‌లోని ఇండియన్ హై కమిషన్ కార్యాలయంపై జరిగిన దాడిపై ఢిల్లీ పోలీసులు కేసు నమోదు చేశారని, దర్యాప్తును ప్రారంభించారని చెప్పారు. ఇండియన్ హై కమిషన్ నుంచి కూడా నివేదిక వచ్చిందన్నారు. దీని ఆధారంగా ఈ కేసు దర్యాప్తు బాధ్యతలను ఎన్ఐఏకు అప్పగించినట్లు తెలిపారు. పంజాబ్ ప్రభుత్వం మార్చి 18 నుంచి అమృత్‌పాల్‌పైనా, ఆయన నడుపుతున్న సంస్థ సభ్యులపైనా పెద్ద ఎత్తున విరుచుకుపడుతోంది. ఆయనకు సన్నిహితంగా వ్యవహరించేవారిలో చాలా మందిని అరెస్ట్ చేసింది. ఆయన భార్య కిరణ్‌దీప్ కౌర్ లండన్ వెళ్లేందుకు ప్రయత్నించినపుడు గురువారం అమృత్‌సర్ విమానాశ్రయంలో పంజాబ్ పోలీసులు నిలిపేశారు. లండన్‌లోని ఇండియన్ హై కమిషన్ కార్యాలయంపై మార్చి 19న ఖలిస్థాన్ మద్దతుదారులు దాడి చేసిన సంగతి తెలిసిందే. అమృత్‌పాల్ సింగ్ పోస్టర్లతో వీరంతా పెద్ద ఎత్తున నినాదాలు చేశారు.

# నెల్లూరు నగరంలో రంజాన్ వేడుకలు

**ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్న మంత్రి,నేతలు**







**నెల్లూరు, ఏప్రిల్ 22 (సమ సమాజం):** నెల్లూరు నగరంలో రంజాన్ ప్రార్ధనలు ప్రశాంతంగా ముగిసాయి.రంజాన్ పండుగ సందర్భంగా నెల్లూరు నగరంలోని బారాషాహిద్ దర్గా వద్ద నిర్వహించిన ప్రార్థనలో పాల్గొన్న వ్యవసాయ శాఖ మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు ఎంపీ వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, నెల్లూరు పార్లమెంటు సభ్యులు ఆదాల ప్రభాకర్ రెడ్డి, మత పెద్ద అబూబకర్ తో పాటు పలువురు ముస్లిం మైనార్టీ నేతలు మత పెద్దలు పాల్గొన్నారు. దర్గామిట్ట బారాషాహీద్ దర్గాలో పవిత్ర రంజాన్ ప్రత్యేక ప్రార్థనలలో నెల్లూరు పార్లమెంట్ సభ్యులు, రూరల్ ఇన్చార్జి శ్రీ ఆదాల ప్రభాకర్ రెడ్డి గారు పాల్గొన్నారు. వేలాది మంది ముస్లిం సోదరులు పాల్గొన్న రంజాన్ ప్రత్యేక ప్రార్థనల అనంతరం ముస్లిం సోదరులను ఉద్దేశించి ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ మతసామరసానికి చిహ్నంగా రంజాన్ పర్వదినాన్ని జరుపుకోవడం సంతోషంగా ఉందన్నారు. నేడు రంజాన్ పర్వదనాన్ని ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్న ప్రతి ముస్లిం కుటుంబానికి ఈ సందర్భంగా శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని చెప్పారు. నెల్లూరులో రంజాన్ సంబరాలు అంబరాన్నంటాయి. ముస్లిం సోదరులు స్థానిక బారాషాహిద్ దర్గా మైదానంలో సామూహిక ప్రార్థనలు నిర్వహించినారు. రంజాన్ మత సామరస్యానికి ప్రతీక అని ముస్లింలు ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకొనే రంజాన్ పండుగ అని,ఆ అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని ఆకాంక్షిస్తున్నానని ఎంపీ ఆదాల ప్రభాకర్ రెడ్డి వ్యాఖ్యానించారు.పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా నెల్లూరు విజయ డైరీ చైర్మన్ కొండ్రెడ్డి రంగారెడ్డి శుభాకాంక్షలు తెలియజేసారు. రంజాన్ ప్రత్యేక పార్థనలలో రాష్ట్ర మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డిగారు, రాజ్యసభ సభ్యులు, జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి గారు, ముస్లిం పెద్దలు, మత గురువులు, నెల్లూరు ముస్లిం ప్రముఖులు పాల్గొన్నారు. నెల్లూరులోని బారాషాహిదర్గా ఈద్గాలో జరిగిన రంజాన్ ప్రార్థనలో నెల్లూరు ఎంపీ, రూరల్ నియోజకవర్గ ఇన్చార్జ్ ఆదాల ప్రభాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఆయనతోపాటు మంత్రి కాకాని గోవర్ధన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు ప్రభాకర్ రెడ్డి, విజయ డైరీ చైర్మన్ రంగారెడ్డి, నుడా చైర్మన్ ముక్కాల ద్వారకానాథ్, మైనారిటీ నేతలు, కార్పొరేటర్లు, వైసిపి నేతలు, ముస్లిం సోదరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. 9వ డివిజన్ నజీరుతోట నందు గల షాదీమంజిల్ లో రంజాన్ పండుగ సందర్భంగా నిర్వహించిన దువాలో నగర శాసనసభ్యులు డాక్టర్ పి. అనీల్ కుమార్ గారు పాల్గొని ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి, ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ ఎండి.ఖలీల్ అహ్మద్, కార్పొరేటర్ కిన్నెర ప్రేమ్ కుమార్, వై.ఎస్.ఆర్.సి.పి. నాయకులు, వంగాల శ్రీనివాసులు రెడ్డి, దొంతాల రఘు, షేక్ అబ్దుల్ సలాం, మైనారిటీ విభాగం జిల్లా అధ్యక్షులు షేక్ సిద్దిక్, తదితరులు పాల్గొన్నారు.

# గంగానది పుష్కరాలకు ప్రత్యేక రైళ్లు

**తెలుగు రాష్ట్రాల ప్రయాణికుకు పలు ట్రైన్స్**



**హైదరాబాద్, ఏప్రిల్ 22 (సమ సమాజం):** గంగా నది పుష్కరాలకు వెళ్లాలనుకుంటున్న తెలుగు ప్రయాణికులకు దక్షిణ మధ్య రైల్వేశాఖ శుభవార్త చెప్పింది .పుష్కరాలకు భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకొని స్పెషల్ ట్రైన్స్ నడపాలని దక్షిణ మధ్య రైల్వే నిర్ణయించింది. తెలుగురాష్ట్రాల్లో వివిధ ప్రాంతాల నుంచి ఈ రైళ్లు ప్రారంభం కానున్నాయి. సికింద్రాబాద్, ప్రయాగ్‌రాజ్, వారణాసి మీదుగా రక్సోల్ వరకు ఒక ప్రత్యేక రైలు నడపున్నట్లు సౌత్ సెంట్రల్ రైల్వే వెల్లడించింది. ఏప్రిల్ 22 నుంచి మే 5 వరకు జరిగే గంగా పుష్కరాల కోసం సికింద్రాబాద్, తిరుపతి, గుంటూరు నుంచి వేర్వేరుగా మూడు ప్రత్యేక రైళ్లను నడపనుంది దక్షిణ మధ్య రైల్వే. ఈ మేరకు ఆయా ప్రత్యేక రైళ్ల టైమింగ్స్, గమ్యస్థానాల వివరాలను పేర్కొంటూ.. అధికారిక ప్రకటనను సౌత్ సెంట్రల్ రైల్వే విడుదల చేసింది. ఏప్రిల్ 23, 30, మే 7 తేదీల్లో ఈ రైలు అందుబాటులో ఉంటుందని తెలిపింది. అంతేకాకుండా తిరుపతి, ప్రయాగ్ రాజ్, వారణాసి మీదుగా దానాపూర్ వరకు మరో ప్రత్యేక రైలు, గుంటూరు, ప్రయాగ్ రాజ్ మీదుగా బెనారస్ వరకు ఇంకో రైలు నడపనున్నట్లు పేర్కొంది. గంగా పుష్కరాలు ప్రారంభమైన నేపథ్యంలో సికింద్రాబాద్ నుంచి రక్సోల్ వరకు నడిచే ప్రత్యేక రైలును ప్రకటించింది దక్షిణ మధ్య రైల్వే. ఈ రైలు సికింద్రాబాద్ నుంచి ప్రయాగ్ రాజ్-వారణాసి మీదుగా రక్సోల్ చేరుకుంటుంది. ఏప్రిల్ 23, ఏప్రిల్ 30, మే 7 తేదీలలో సికింద్రాబాద్ నుంచి రక్సోల్‌కి ప్రతి ఆదివారం రాత్రి 10: 30 నిముషాలకు ప్రారంభమవుతుంది. సికింద్రాబాద్ నుంచి రక్సోల్ వరకు నడిచే ప్రత్యేక రైలు మాదిరిగానే తిరుపతి నుంచి దానాపూర్‌కి కూడా మరో స్పెషల్ ట్రైన్ ప్రారంభం కానుంది. ఈ ట్రైన్ తిరుపతి నుంచి ప్రయాగ్ రాజ్-వారణాసి మీదుగా దానాపూర్ చేరుతుంది. ఇక ఈ ట్రైన్ ఏప్రిల్ 22 / 29 అలాగే,మే 7వ తేదీలలో తిరుపతి నుంచి ప్రారంభమవుతుంది. గంగా పుష్కరాలకు వెళ్లే వారి కోసం గుంటూరు నుంచి కూడా ప్రత్యేక రైలు ఉంది. ఈ ట్రైన్ గుంటూరు నుంచి ప్రయాగ్ రాజ్ మీదుగా బెనారస్ వరకు వెళ్తుంది. ఏప్రిల్ 22 / 29 అలాగే, 06 మే తేదీలలో ఇది నడుస్తుంది.

# ఇస్రో మరో ఘన విజయం



ప్రయోగం జరిగిన 20 నిమిషాల తర్వాత ఎత్తులో.. భూమి చుట్టూ తిరగ నున్నాయి. ఈ ప్రయోగం విజయ వంతం అయినందున.. త్వరలో చంద్రయాన్ -2, ఆదిత్య రాకెట్ ప్రయోగాలు చేయాలని ఇస్రో భావిస్తోంది. ఈ ఉపగ్ర హంలో సింథటిక్ ఎపర్చరు రాడార్ పేలోడ్‌ను ఉంచారు. దాంతో అన్ని వాతావరణ పరిస్థితుల్లో రేయిం బవళ్లు కవరేజీ అందించడానికి సాయప డుతుంది. లూమాలైట్ -4 ఉపగ్రహాన్ని ఇన్‌స్టిట్యూట్ ఫర్ ఇన్ఫోకామ్ రీసెర్చ్, నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్ లోని శాటిలైట్ టెక్నాలజీ అండ్ రీసెర్చ్ సెంటర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేశారు.

(మొదటి పేజి తరువాయి) కక్ష్యలోకి శాటిలైట్స్ ప్రవేశించాయి. ఇస్రో.. నాలుగు దశల్లో శాటిలైట్స్ ను నింగిలోకి ప్రవేశపెట్టారు. పీఎస్ఎల్వీ సీ-55 రాకెట్ ద్వారా రెండు విదేశీ ఉపగ్రహాలను నింగిలోకి పంపించారు ఇస్రో సైంటిస్టులు. ఈ రాకెట్ లో సింగపూర్ కు చెందిన 741 కిలోల ఇక్షా 2 శాటిలైట్, 16 కిలోలున్న లూమిటైట్ శాటిలైట్స్ ను మోసుకెళ్లింది. వాటితో పాటు భారత్ కు చెందిన రెండు ఉపగ్రాహాలను నింగిలోకి పంపించింది. ఈ ఉపగ్రహాలు భూమికి 586 కిలోమీటర్ల ప్రతినెలా ఒక ప్రయోగం ఉంటుందన్నారు. సింగపూర్ ఇ-నావిగేషన్ సముద్ర భద్రతను పెంపొందిం చడం, ప్రపంచ షిప్పింగ్ కమ్యూనిటీకి ప్రయోజనం చేకూర్చడం ఈ సాటిలైట్ లక్ష్యం. ఇదిలా ఉండగా, పీఎస్ఎల్వీ-55 ప్రయోగంతో హైదరాబాద్‌కు చెందిన స్టార్టప్ ధ్రువ స్పేస్ తమ పరికరాలను పరీక్షించనుంది. శాటిలైట్ ఆర్బిటాల్ డిప్లయర్ (డీఎస్ఓడీ)కు సంబంధించిన రెండు వేరియంట్లు, ఉపగ్రహ ఆధారిత డేటా రిలే కార్యక్రమాలను ఉపయోగపడే రేడియో ఫ్రీక్వెన్సీ మాడ్యూల్‌ను ఈ స్టార్టపే అందించింది.

# రేవంత్, ఈటెల మధ్య రాజకీయ సవాళ్లు


(మొదటి పేజి తరువాయి) వారు ప్రభుత్వంపై పోరాడటం అవసరమేమో అనిపిస్తుందని సూచించారు. ఈ సందర్భంలో కొంచెం ఆలోచించాలని తెలంగాణ ప్రస్తుత పరిస్థితులపై సంపూర్ణ అవగాహన ఉన్న ఇద్దరికీ చెప్పడం తన బాధ్యత అని చెప్పుకొచ్చారు. దేశంలోనే అత్యంత ధన ప్రభావిత ఎన్నికల కార్యాచరణ తెలంగాణలో కొనసాగుతోందన్నారు. తెలంగాణ రాజకీయ కార్యకర్తలందరూ గత తొమ్మిది సంవత్సరాలుగా చూస్తున్న వాస్తవమిదని తెలిపారు. ఇందుకు కారణంగా ఉన్న అసలైన దుర్మార్గ వ్యవస్థపై పోరాడాల్సిన కర్తవ్యం మనకు తప్పనిసరిగా ఉన్నదనేది నిజమని చెప్పారు. ఈ విధానాన్ని అధికారపార్టీ ప్రజాస్వామ్య హనన రాజకీయ దుష్కృత్య ధోరణులపై కాక, ప్రతిపక్షాల నేతలు పరస్పరం చేసుకునే మాటల, సవాళ్ల దాడులు, బీఆర్ఎస్‌కు వేడుకలు అవుతున్నాయని విజయశాంతి పేర్కొన్నారు. ఇదిలావుంటే ఈటెల వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేత అద్దంకి దయాకర్ మండిపడ్డారు. ఈ వ్యాఖ్యలతో ఈటెల తనపై ఉన్న గౌరవాన్ని కోల్పోయారని అన్నారు. ఇంతకాలం ఉద్యమనేతగా ఆయనపై గౌరవం ఉండేదన్నారు. కానీ రేవంత్‌పై ఆరోపణలతో గౌరవం కోల్పోయారన్నారు. మునుగోడులో కాంగ్రెస్ కార్యకర్తలు సొంతంగా డబ్బు ఖర్చు చేసుకుని పోరాడమన్నారు. నిజానికి అక్కడ బిఆర్ఎస్‌తో పాటు బిజెపి కోట్లు కుమ్మరించిందన్నారు. ఇకపోతే హుజూరాబాద్ ఎన్నికలో ఈటెల 25 కోట్లు తీసుకున్నాడని తాను ఆనాడే ఆరోపించానని ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి అన్నారు. వారిద్దరి మధ్య లెక్కల పంచాయితీ ఉందన్నారు. ఈటెల, రేవంత్ ఇద్దరూ దొంగలేనని ఆరోపించారు.

# రాష్ట్రంలో ఘనంగా రంజాన్ వేడుకలు



(మొదటి పేజి తరువాయి) మతాల అభివృద్ధికి బీఆర్ఎస్ ప్రభుత్వం కట్టుబడి ఉందని మంత్రులు స్పష్టం చేశారు. ఇటీవలే ప్రభుత్వ ఆధ్వర్యంలో ఎల్బీ స్టేడియంలో ముస్లిం సోదరులకు ఇఫ్తార్ విందు ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. ముస్లింల పవిత్ర రంజాన్ పండుగ సందర్భంగా మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ శుభాకాంక్షలు తెలిపారు. శనివారం సనత్‌నగర్ లోని వెల్ఫేర్ సెంటర్ గ్రౌండ్ లో వేలాది మంది ముస్లింలు నిర్వహించిన సామూహిక ప్రార్థన లలో మంత్రి పాల్గొన్నారు. ప్రార్థనల అనంతరం ముస్లింలను ఆలింగనం చేసుకొని ఈద్ ముబారక్ తెలిపారు. త సామరస్యానికి ప్రతీక రంజాన్ అని, నెల రోజుల పాటు ఎంతో నిష్ఠతో ఉపవాస దీక్షలు చేస్తారని మంత్రి పేర్కొన్నారు. పండుగను సంతోషంగా జరుపుకోవాలని, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆదేశాల మేరకు ప్రభుత్వం అన్ని ఏర్పాట్లు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ డివిజన్ బీఆర్ఎస్ అధ్యక్షులు కొలన్ బాల్ రెడ్డి, నాయకులు సరాఫ్ సంతోష్ ఖలీల్, రాజేశ్, జమీర్ తదితరులు పాల్గొన్నారు. హైదరాబాద్‌లోని కేపీహెచ్‌బీ కాలనీలో ఉన్న ఈద్గాలో మంత్రి మహమూద్ అలీ, సికింద్రాబాద్‌లో మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్, సిద్దిపేటలో మంత్రి హరీశ్ రావు, సూర్యాపేట మంత్రి జగదీశ్ రెడ్డి, బండ ప్రకాశ్, నిర్మల్‌లోని చించోలి-బి సమీపంలోని ఈద్గాలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి సామూహిక ప్రార్థనల్లో పాల్గొన్నారు. రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా కేంద్రమైన సిద్ధిపేట సూఫీ మసీదు ఆవరణలోని ఈద్గా వద్ద పవిత్ర రంజాన్ పండుగ వేడుకల్లో రాష్ట్ర ఆర్థిక, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు పాల్గొన్నారు. ముస్లిం సోదరులతో అలై బలై తీసుకుని రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు మంత్రి హరీశ్ రావు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ముస్లిం సోదరులకు అందరికీ రంజాన్ పండుగ శుభాకాంక్షలు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ముస్లింలు భక్తి శ్రద్ధలతో రంజాన్ పండుగ జరుపుకుంటున్నారని తెలిపారు. సీఎం కేసీఆర్ పాలనలో తొమ్మిదేండ్ల నుంచి అందరూ అన్నదమ్ముళ్ల వలె పండుగలు జరుపుకుంటున్నారని పేర్కొన్నారు. అన్ని వర్గాల్లో కుల మతాలకు అతీతంగా అభివృద్ధి జరుగుతున్నదని స్పష్టం చేశారు. కులాల, మతాల మధ్య చిచ్చు పెట్టే పార్టీల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర మంత్రి హరీశ్ రావు సూచించారు.

# మళ్లీ కరోనా డేంజర్ బెల్స్ !



(మొదటి పేజి తరువాయి) ప్రజలు మరింత అప్రమత్తంగా ఉండాల్సిన అవస రాన్ని కేసుల పెరుగుదల గుర్తు చేస్తోంది. మాస్కులు ధరించడం, భౌతిక దూరం పాటించడం నిరంతర ప్రక్రియగా మారాలి. తాజాగా కరోనా వైరస్ మళ్లీ కోరలు చాస్తోంది. చాపకింద నీరులా రోజురోజుకు మరింత విస్తరిస్తోంది. వైరస్ వ్యాప్తి ఉధృతమవుతోంది. తాజాగా మరోసారి 12వేలకు పైగా కేసులు నమోదయ్యాయి. శనివారం కేంద్ర ఆరోగ్యశాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశంలో కొత్తగా 12,193 మందికి కరోనా పాజిటివ్‌గా నిర్ధారణ అయింది. ఇటీవల కొత్త కేసుల్లో పెరుగుదల కనిపిస్తుండటంతో క్రియాశీల కేసులు 67,556 (0.15శాతం)కి చేరాయి. శు క్రవారం నాటికి 42 మంది చనిపోయారు. ప్రస్తుతం రికవరీ రేటు 98.66 శాతంగా ఉంది. ఇప్పటివరకూ 220.66 కోట్ల టీకా డోసులు పంపిణీ చేసినట్టు పేర్కొన్నారు. కరోనా కేసులు పెరుగుతుండడంతో కేంద్ర ప్రభుత్వం అన్ని రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. 'కొవిడ్ మహమ్మారి ఇంకా ముగిసిపోలేదు.. వైరస్ కట్టడి విషయంలో అలసత్వం వహించకుండా అప్రమత్తంగా ఉండాలంటూ కేంద్ర ఆరోగ్యశాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ రాష్ట్రాలకు లేఖ రాశారు. శుక్రవారం ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాలకు లేఖలు రాసింది. కరోనా మహమ్మారి నివారణకు తీసుకోవాల్సిన చర్యల గురించి వివరిస్తూ.. ఢిల్లీ, తమిళనాడు, ఉత్తరప్రదేశ్, హర్యానా, కర్ణాటక, కేరళ, మహారాష్ట్ర, రాజస్థాన్ రాష్ట్రాలకు లేఖలు రాసింది. ఎనిమిది రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల ప్రభుత్వ ప్రధాన కార్యదర్శులు, ప్రిన్సిపల్ సెక్రటరీలకు కేంద్ర ఆరోగ్య శాఖ కార్యదర్శి రాజేష్ భూషణ్ లేఖలు రాశారు. కరోనా వైరస్ నిర్మూళనకు అన్ని రకాల చర్యలు తీసుకోవాలని లేఖలో స్పష్టం చేశారు. ఈ క్రమంలో ప్రజలు తాము జాగ్రత్తలు పాటిస్తూ మిగతావారు పాటించేలా చేయాలి. నిర్లక్ష్యం వహించకుండా ప్రజలందరూ మాస్కులు తప్పక ధరించాలని అధికారులు సూచించారు. కరోనా కేసులు పెరిగే అవకాశం కనిపిస్తోంది. ఈ నేపథ్యంలో ప్రపంచ వ్యాప్తంగా మరోమారు ప్రజలు జాగ్రత్తలతో నిత్యజీవితాలను గడపాల్సి ఉంది. ఇతర రాష్ట్రాల్లో కేసులు పెరుగుతున్నందున ప్రతి ఒక్కరూ స్వీయ జాగ్రత్తలు పాటించాలి. జూన్ వరకు పెళ్లిళ్లు, విహార యత్రాలు ఎక్కువగా ఉన్నందున వచ్చే మూడు నెలలపాటు ప్రభుత్వం చెప్పే జాగ్రత్తలు ప్రజలందరూ పాటించాలని సూచించారు. పొరుగు రాష్ట్రాల్లో కరోనా కేసులు పెరుగుతున్నందున పక్క రాష్ట్రాల వారు జాగ్రత్తగా ఉండాల్సిందే. మరోవైపు కొవిడ్ వ్యాక్సినేషన్ సమర్థంగా సాగుతోందని అధికారులు తెలిపారు. అర్హులైన ప్రతిఒక్కరూ కొవిడ్ వ్యాక్సిన్ తీసుకోవాలి. ప్రభుత్వం తీసుకున్న చర్యలు, ప్రజల అప్రమత్తత కారణంగా థర్డ్ వేవ్‌లో తక్కువ నష్టంతో బయటపడ్డాం. ప్రభుత్వ చర్యల వల్ల కొంతవరకు పరిస్థితులు మెరుగుపడ్డాయి. ఎక్కడైనా కేసులు పెరుగుతుంటే.. వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారులకు ఆదేశాలు జారీచేసింది. ఎక్కడైనా కేసులు పెరుగు తుంటే.. వెంటనే చర్యలు చేపట్టాలని జిల్లా వైద్యాధికారు లకు ఆదేశాలు జారీచేసింది. ప్రజలు మాస్కులు తప్పనిసరిగా ధరించేలా విస్తృతంగా ప్రచారం చేయాలని నిర్ణయించింది. ఈ నేపథ్యంలోనే కేంద్ర ఆరోగ్యశాఖ రాష్ట్రాలను అప్రమత్తం చేసింది. ఒక్కసారి వైరస్ వ్యాప్తి మొదలైతే.. అత్యంత వేగంగా విస్తరిస్తుందని, కొవిడ్ జాగ్రత్తలు పాటించడంలో ఉదాసీనంగా వ్యవహరించ వద్దని సూచించింది.

# నేడు చేవెళ్లలో బిజెపి భారీ బహిరంగసభ



(మొదటి పేజి తరువాయి) ఇప్పటికే కసరత్తు మొదలు పెట్టింది. అధికార బిఆర్ఎస్ ఆత్మీయ సమ్మేళనాలతో కార్యకర్తలను కర్తవ్యోన్ముఖులను చేస్తోంది. ఇక బిజెపి చేరికలపై దృష్టి పెట్టింది. ఈ క్రమంలో చేవెళ్లలో ఆదివారం నిర్వహించే భారీ బహిరంగ సభకు కేంద్రహోంమంత్రి అమిత్ షా హాజరు కానున్నారు. బిజెపి ఇందుకోసం భారీగా ఏర్పాట్లు చేస్తోంది. అలాగే సభలో చేరికలపై ప్రత్యేక దృష్టి సారించింది. అయితే ప్రధాన నేతలు ఎవరు కూడా బిజెపిలోకి చేరలేకపోతున్నారు. ఈ క్రమంలో ప్రజల్లో భరోసా నింపేలా 23న చేవెళ్లలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తోంది. ఈ సభను అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకున్న రాష్ట్ర బీజేపీ నాయకులు.. జనసమీకరణపై ప్రత్యేక దృష్టి సారించారు. కేంద్ర హోం మంత్రి అమిత్ షా హాజరవుతున్న ఈ సభను సక్సెస్ చేసేందుకు శతవిధాల ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఇప్పటికే చేవేళ్లలో ఏర్పాట్లు శరవేగంగా కొనసాగుతున్నాయి. దగ్గరుండి పార్టీ నేతలు సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్నారు. చేవేళ్లకు వెళ్లే దాదాపు అన్ని రహదారుల గుండా బీజేపీ నాయకులు తమ ఫ్లెక్సీలను ఏర్పాటు చేసుకున్నారు. ఎక్కడ చూసినా బీజేపీ ఫ్లెక్సీలు కనిపిస్తున్నాయి. సభను సక్సెస్ చేసి, కార్యకర్తల్లో జోష్ నింపాలని ఆ పార్టీ సీనియర్లు భావిస్తున్నారు. ఇందులో భాగంగానే అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. పార్లమెంటరీ ప్రవాస్ యోజన ప్రోగ్రాంలో భాగంగా రాష్ట్రంలో జరుగుతున్న మొదటి బహిరంగ సభ ఇదే కావడంతో రాష్ట్ర బీజేపీ నేతలు ఈ కార్యక్రమాన్ని ప్రతిష్టాత్మకంగా తీసుకొన్నారు. మూడు రోజులుగా సభ ఏర్పాట్లలో రాష్ట్ర నేతలు మునిగారు. ఇప్పటికే బండి సంజయ్ ఏర్పాట్లను పరిశీలించి, జన సమీకరణపై పార్టీ నేతలతో చర్చించారు. కనీసం లక్ష మందిని సభకు తరలించడమే లక్ష్యంగా పార్టీ నాయకులు శ్రమిస్తున్నారు. హైదరాబాద్ సిటీకి వేదిక దగ్గరగా ఉండడం, ఉమ్మడి రంగారెడ్డి జిల్లాలో జరుగనుండడంతో పెద్ద సంఖ్యలో జనాన్ని తరలించడంపై పార్టీ నేతలు దృష్టి పెట్టారు. 23న ఆదివారం అమిత్ షా సుమారు నాలుగున్నర గంటల పాటు హైదరాబాద్ లో గడపనున్నారు. మధ్యాహ్నం 3. 30 గంటలకు ఢిల్లీ నుంచి ప్రత్యేక విమానంలో శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. రాత్రి 7. 50 గంటలకు తిరిగి ఢిల్లీ వెళ్లనున్నారు. షెడ్యూల్ ప్రకారం శంషాబాద్ ఎయిర్ పోర్టు నుంచి నోవాటెల్ హోటల్‌కు చేరుకుంటారు. ఆస్కార్ అవార్డు గెలుచుకున్న ట్రిపుల్ ఆర్ మూవీ టీంతో 4 నుంచి 4. 30 గంటల వరకు సమావేశం అవుతారు. సాయంత్రం 4. 30 నుంచి 5.10 వరకు అక్కడే బీజేపీ రాష్ట్ర ముఖ్య నేతలతో భేటీ అయి తాజా రాజకీయ పరిస్థితులపై చర్చిస్తారు. 6 గంటలకు చేవెళ్ల సభకు చేరుకొని 7 గంటల వరకు అక్కడే ఉంటారు. అనంతరం అక్కడి నుంచి బయలుదేరి 7. 45 కు శంషాబాద్ ఎయిర్ పోర్టుకు చేరుకుంటారు. 7.50 గంటలకు ఢిల్లీ బయలు దేరుతారు.

# ఎన్నికలు జరిగితే మళ్లీ మోడీదే హవా

(మొదటి పేజి తరువాయి) అంటే...కాస్త అటూఇటూగా అసంతృప్తి కూడా పెరిగినట్టే. ద్రవ్యోల్బణం, నిరుద్యోగిత వంటి ప్రధాన సమస్యలు ఉండనే ఉన్నాయి. అవినీతిపై పోరాటం ఆగదంటూ ఘనంగా పాలకులు చెప్పుకుంటున్నప్పటికీ, ఆ సాకుతూ ప్రతిపక్షాలను టా÷-గ్గ్÷ట్ చేసుకుని కేంద్ర దర్యాప్తు సంస్థలను ఉసిగొలుపుతున్నారనే అపప్రదను కేంద్రం ఎదుర్కొంటోంది. బీజేపీయేతర రాష్ట్రాల్లో గవర్నర్లు అక్కడి ప్రభుత్వాలను పనిచేయనీయడం లేదని, ఈరకంగా కక్ష సాధిస్తూ, ఫెడరల్ వ్యవస్థను దెబ్బతీస్తున్నారనే విమర్శలూ ఉన్నాయి. పశ్చిమబెంగాల్, ఢిల్లీ, కేరళ, తమిళనాడు, తెలంగాణ రాష్ట్రాల్లో పాలక ప్రభుత్వాలకు, గవర్నర్లకు మధ్య సయోధ్య కుదరని సందర్భాలు ఇటీవల కాలంలో ఎక్కువగానే చోటుచేసుకున్నాయి. ప్రభుత్వాలు కోర్టులను ఆశ్రయించిన సందర్భాలు కూడా లేకపోలేదు. మూడు నెలలకు ఒక ప్రభుత్వాన్ని కూల్చడం కేంద్ర సర్కార్‌కు పరిపాటైందని, నయానో భయానో తమ నేతలను బీజేపీ వైపు తిప్పుకుని ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ప్రభుత్వాలను కూల్చదోయడం ఒక రివాజుగా మారిందని ప్రతిపక్షాలు తరచు బీజేపీపై విరుచుకుపడుతున్న సందర్భాలు ఉన్నాయి. గోవా, మధ్యప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్రల్లో బీజేపీ అధికారం హస్తగతం చేసుకున్న తీరు ఇందుకు ఉదాహరణలుగా నిలుస్తున్నాయి. ప్రతిపక్షాలు లేని ఏకపార్టీ పాలనతో నియంతృత్వం వైపు బీజేపీ మొదట్నించీ అడుగులు సారిస్తోందనే అపప్రదను ఎదుర్కొంటూనే ఉంది. యూపీలో యోగి ఆదిత్యనాథ్ సర్కార్‌లో చోటుచేసుకుంటున్న ఎన్‌కౌంటర్లు, బుల్డోజర్ల కూల్చివేతలు వంటివి మాఫియాపై ఉక్కుపిడికిలిగా చెబుతున్నప్పటికీ, నిరసనలు, అసంతృప్తులు కూడా చోటుచేసుకుంటూనే ఉన్నాయి. వందే భారత్ ఎక్స్‌ప్రెస్‌లు విస్తరిస్తున్నప్పటికీ కరోనా పేరుతో ఆగిపోయిన ప్యాసింజర్ రైళ్లు మళ్లీ ఎప్పుడు పట్టాల మీదకు వస్తాయని సామాన్య ప్రజానీకం ప్రశ్నిస్తూనే ఉన్నారు. ఇదే కరోనా పేరుతో సీనియర్ సిటిజన్లకు రాయితీలు తొలగించారు. మళ్లీ ఎప్పుడు పునరుద్ధరిస్తారనే విషయంపైనా కేంద్రం మీనమేషాలు లెక్కిస్తుండం కూడా సామాన్య ప్రజానీకంలో అసంతృప్తిని కలిగిస్తోంది.'టైమ్స్ నౌ నవభారత్' సర్వేలో మరో విడ్డూరం చోటుచేసుకుంది. ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ జగన్‌దే హవా అని సర్వే చెబుతోంది. ఏపీలో వైఎస్ఆర్‌సీపీకి 24 నుంచి 25 ఎంపీ సీట్లు వచ్చే అవకాశం ఉందని సర్వే తేల్చింది. అయితే, ఇక్కడే సర్వే నిబద్ధతపై పలువురు ప్రశ్నలు సంధించడం మొదలుపెట్టారు. ఏపీలో ప్రశ్నిస్తే దాడులు... అధికార వైసీపీ నేతల అక్రమాలు, అప్పులు పుడితే తప్ప ఉద్యోగులకు జీతాలివ్వలేకపోవడం... కోడికత్తి కేసు, వైఎస్ వివేకా హత్యకేసుల్లో సీఎం జగన్ విశ్వసనీయత ప్రశ్నార్థకం కావడం, ఉపాధ్యాయులు, ప్రభుత్వోద్యోగులు సహా అన్ని వర్గాల నుంచీ వ్యతిరేకత ఎదురవుతున్న తరుణంలో జగన్ హవా అంటూ టౌమ్స్ నౌ నవభారత్ చేసిన సర్వేకి ఏమాత్రం ప్రామాణికత ఉంటుందో చెప్పాల్సిన పనిలేదు. ఇన్ని చిక్కుల్లో కూరుకుపోయిన ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొద్దికాలం క్రితం బెన్నెట్ కోల్‌మన్ అండ్ కంపెనీ (టైమ్స్ గ్రూప్)తో రూ.8.15 కోట్లతో ఒక డీల్ కుదుర్చుకుంది. రాష్ట్రం, పార్టీ నేతల ఇమేజ్‌ను జాతీయ స్థాయిలో పెంచేందుకు, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ పథకాలకు విస్తృత ప్రచారం కల్పించేందుకు ఉద్దేశించిన డీల్ ఇది. సహజంగానే ఈ ఒప్పందం విమర్శలకు గురైంది. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ, ఆ పార్టీ అధినేత జగన్ పలు వివాదాల్లో ఇప్పటికే చిక్కుకున్నందున ఇమేజ్ మార్పు కోసం ఈ డీల్ ఉద్దేశించారని, ఇందుకు ప్రజాధనం దుర్వినియోగం చేయడం ఏమిటని విమర్శకులు నిలదీస్తున్నారు. బెన్నెట్ కోల్‌మన్ అండ్ కంపెనీతో కుదుర్చుకున్న ఒప్పందానికి అనుగుణంగానే తాజా సర్వేలో వైఎస్ఆర్‌సీపీకి 24 నుంచి 25 ఎంపీ సీట్లు సర్వేలో కట్టపెట్టినట్టు రాజకీయ పండితులు అభిప్రాయపడుతున్నారు.

# 24నుంచి రెండు రోజులపాటు కేరళలో మోడీ పర్యటన



(మొదటి పేజి తరువాయి) లేఖపై మిస్టరీ వీడలేదు.ఈ లేఖ ఏప్రిల్ 17వ తేదీనే కేరళ రాష్ట్ర బీజేపీ కార్యాలయానికి చేరిందని పోలీసులు వెల్లడించారు. అనంతరం ఆ లేఖను పోలీసు ముఖ్య అధికారికి.. కేరళ బీజేపీ రాష్ట్రఅధ్యక్షుడు కే సురేంద్రన్ తెలిపారు. 24 నుంచి ప్రధాని మోడీ రెండు రోజుల పాటు కేరళలో పర్యటించనున్నారు. ఇందులో భాగంగా పలు అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేయనున్నారు. అంతేకాకుండా బీజేపీ యువజన సంఘాలు నిర్వహించే 'యువం' అనే సమావేశంలోనూ పాల్గొంటారు. ఈ నేపథ్యంలో మోడీకి బెదిరింపు లేఖ రావడంపై స్థానికంగా కలకలం రేపుతోంది. ప్రధాని మోడీ ఏప్రిల్ 24వ తేదీన కొచ్చికి చేరుకుంటారు. అక్కడ రోడ్‌షో నిర్వహిస్తారు. అనంతరం యూత్ మీటింగ్‌కు హాజరవుతారు. 9 కీలక చర్చ్‌ల ప్రతినిధులతో సమావేశమవుతారు. 25న తిరువనంతపురం చేరుకోనున్న మోడీ..వందేభారత్ ఎక్స్‌ప్రెస్‌ను ప్రారంభించనున్నారు. ఆ తర్వాత సెంట్రల్ స్టేడియం నుంచి పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభిస్తారు. అక్కడి నుంచి నేరుగా గుజరాత్‌కు వెళ్తారు.

# మంత్రి కేటీఆర్‌కు మరో ఇన్విటేషన్

(మొదటి పేజి తరువాయి) ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ రంగంలో తమ అనుభవాలను వివరిస్తారని నిర్వాహకులు తెలిపారు. మంత్రి కేటీఆర్ హాజరు కావడం ద్వారా దుబాయ్‌లో ఉన్న భారతదేశ, ముఖ్యంగా తెలుగు ప్రవాస భారతీయ టెక్నాలజీ రంగ నిపుణులకు ఎంతో స్ఫూర్తిని ఇస్తుందని తెలిపారు. తెలంగాణ అనుభవాల నుంచి విదేశాలతో పాటు ముఖ్యంగా మిడిల్ ఈస్ట్, ఆఫ్రికన్ రీజియన్ వంటి ప్రాంతాల నుంచి వస్తున్న ప్రతినిధులు స్ఫూర్తి పొందేందుకు అవకాశం ఉంటుందన్నారు. 41వ గ్లోబల్ ఎడిషన్ ఆఫ్ వరల్డ్ ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ షో కార్యక్రమంలో భాగంగా ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ విభాగంలో అద్భుతమైన ఫలితాలు సాధించిన సంస్థలకు, వ్యక్తులకు అవార్డులు ప్రదానం చేయనున్నారు.



# నీట్ తరహాలో ఇంజనీరింగ్ ప్రవేశ పరీక్ష

## అధ్యయనం చేస్తున్న కేంద్రప్రభుత్వం

**న్యూఢిల్లీ,ఏప్రిల్22(సమ సమాజం):** ఒకే దేశం.. ఒకే ప్రవేశ పరీక్ష.. విధానాన్ని అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం.. నీట్ తరహాలోనే ఇంజినీరింగ్ పరీక్షను కుడా జాతీయ స్థాయిలో ఒకే ఉమ్మడి ప్రవేశ పరీక్ష నిర్వహించాలని భావిస్తోంది. ఇటీవల భువనేశ్వర్ లో జరిగిన ఐఐటీ కౌన్సిల్ మీటింగ్ లో ఈ అంశం చర్చకు వచ్చింది. నిట్ తరహాలో ఇంజినీరింగ్ పరీక్ష నిర్వహణ సాధ్యమేనా అనే కోణంలో అధ్యయనం చేయాలని కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ అధికారులకు సూచించారు. ఇప్పటికే సెంట్రల్ వర్సిటీల్లో డిగ్రీ, పీజీ సీట్ల భర్తీకి సీయూసెట్ ను ప్రవేశపెట్టిన సంగతి తెలిసిందే. 2023-24 విద్యాసంవత్సరం నుంచి 57 కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థల్లో ప్రవేశపెట్టనున్న 4ఏళ్ల ఇంటిగ్రేటెడ్ బీఈడీ సీట్లను కూడా జాతీయ ప్రవేశపరీక్ష ద్వారానే నింపుతామని ఇప్పటికే కేంద్రం ప్రభుత్వం ప్రకటించింది.

# రాహుల్ అరుదైన ఘనత

## 197 ఇన్నింగ్స్‌లలోనే 7 వేల పరుగులు



లక్నో,ఏప్రిల్22(సమ సమాజం): ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో లక్నో సూపర్ జెయింట్స్‌కు సారథ్యం వహిస్తున్న కేఎల్ రాహుల్ టీ20 క్రికెట్‌లో అత్యంత అరుదైన ఘనత సాధించాడు. మహ్మద్ షమీ వేసిన మూడో ఓవర్ చివరి బంతికి ఫోర్ కొట్టిన రాహుల్ టీ20 క్రికెట్‌లో 7 వేల పరుగులు పూర్తి చేసుకున్నాడు. అంతేకాదు, అత్యంత వేగంగా ఆ ఘనత సాధించిన ఇండియన్ బ్యాటర్‌గా రికార్డులకెక్కాడు. రాహుల్ 197 ఇన్నింగ్స్‌లలోనే 7 వేల టీ20 పరుగులు సాధించాడు. విరాట్ కోహ్లి 212, శిఖర్ ధావన్ 246, సురేశ్ రైనా 251, రోహిత్ శర్మ 258 ఇన్నింగ్స్‌లలో 7 వేల పరుగులు సాధించారు. మ్యాచ్‌లో తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ జట్టు 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి 135 పరుగులు చేసింది. వృద్ధిమాన్ సాహా 47, హార్దిక్ పాండ్యా 66 పరుగులు చేశారు. అనంతరం 136 పరుగుల విజయ లక్ష్యంతో బ్యాటింగ్ ప్రారంభించిన లక్నో 15 ఓవర్లు ముగిసే సరికి 2 వికెట్ల నష్టానికి 107 పరుగులు చేసింది. రాహుల్ 62 పరుగు చేశాడు.

# వయసు మీద పడుతోంది

## కెరియర్ చివరిదశలో ఉంది

## నిర్మొహమాటంగా చెప్పేసిన ధోనీ




చెన్నై,ఏప్రిల్22(సమ సమాజం): చెన్నై సూపర్ కింగ్స్ కెప్టెన్ ధోనీ .. తన క్రికెట్ కెరీర్‌పై కీలక విషయాన్ని వెల్లడించారు. తన కెరీర్ చివరి దశలో ఉన్నట్లు చెప్పాడు. ఐపీఎల్‌లో భాగంగా శుక్రవారం హైదరాబాద్ సన్‌రైజర్స్‌తో జరిగిన మ్యాచ్‌లో చెన్నై జట్టు ఏడు వికెట్ల తేడాతో నెగ్గిన విషయం తెలిసిందే. అయితే మ్యాచ్ ముగిసిన తర్వాత మీడియాతో మాట్లాడుతూ.. ఇదే తన కెరీర్‌లో చివరి దశ అని పేర్కొన్నాడు.రిలినీ డగౌట్‌లోకి రాగానే క్రికెట్ అభిమానులు భారీ సంఖ్యలో అరుపులు, కేకలు పెట్టారు. ఎంత సుదీర్ఘ కాలం ఆడినా.. ఇదే తన కెరీర్‌లో చివరి ఫేజ్ అని తెలిపాడు. రెండేళ్ల తర్వాత అభిమానులు మళ్లీ స్టేడియానికి వస్తున్నారని, ఇక్కడకు రావడం సంతోషంగా ఉందని, ప్రేక్షకులు తమపై ఎంతో ఆదరాభిమానులు చూపిస్తున్నట్లు చెప్పాడు. కెప్టెన్‌గా భారత జట్టుకు ధోనీఅందించిన విజయాలు చిరస్మరణీయం. అతడి సారథ్యంలోని భారత జట్టు(÷ు।జీప ఎనిటతిజీ) ప్రపంచ అగ్రశ్రేణి జట్టుగా ఎదిగింది. ఆ తర్వాత అంతర్జాతీయ క్రికెట్ నుంచి తప్పుకున్నప్పటికీ ఇండియన్ ప్రీమియర్ లీగ్ లో చెన్నైకి ఆడుతూ అభిమానులను అలరిస్తున్నాడు. ఐపీఎల్ నుంచి కూడా ధోనీ రిటైర్ కాబోతున్నాడంటూ చాలా సంవత్సరాలుగా వార్తలు వినిపిస్తున్నాయి. ఎప్పటికప్పుడు ఈ సీజనే ధోనీకి చివరిదంటూ వార్తలు వైరల్ అయ్యాయి. ఈ వార్తలపై ధోనీ ఎప్పుడూ బహిరంగంగా స్పందించనప్పటికీ.. తాజాగా మాత్రం బాంబు పేల్చాడు. తన కెరియర్ చివరి దశలో ఉందని పేర్కొన్నాడు. ఇదే తనకు చివరి సీజన్ అని సంకేతాలిచ్చాడు. హైదరాబాద్‌పై విజయం సాధించిన అనంతరం డగౌట్ నుంచి బయటకు వచ్చిన ధోనీని చూసి అభిమానులు కేరింతలు కొట్టారు. తన వయసు పెరిగిందని, ఈ విషయం చెప్పడానికి తాను సిగ్గుపడబోనని చెప్పాడు. తన కెరియర్ చివరి దశకు చేరుకున్నట్టేనని అన్నాడు. ఏది ఏమైనప్పటికీ తాను చాలా సుదీర్ఘకాలం క్రికెట్ ఆడానని పేర్కొన్నాడు. సచిన్ టెండూల్కర్(÷ూజీఇరతిని ÷ు।నిటబీ÷ఖజీస)లా 16 ఏళ్లకే కెరియర్‌ను మొదలుపెడితే ఆటను మరింతగా ఆస్వాదించవచ్చన్నాడు. రెండేళ్ల తర్వాత అభిమానులకు స్టేడియానికి వచ్చి మ్యాచ్‌లు చూసే అవకాశం లభించిందని అన్నాడు. ఇక్కడుండడం చాలా ఆనందంగా ఉందన్న ధోనీ.. అభిమానులు తనపై ప్రేమాభిమానాలు కురిపించారని అన్నాడు. తన కెరియర్ చివరి దశలో ఉందని, ఇదే చివరి సీజన్ అంటూ ధోనీ ఇచ్చిన హింట్‌తో అభిమానులను షాక్‌కు గురిచేసింది. ధోనీని ఇక మైదానంలో చూడలేమా? అని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ధోనీ మరికొన్ని సీజన్ల పాటు ఐపీఎల్‌లో కొనసాగాలని కోరుతున్నారు.

# పరుగుల వేటలో చతికిల పడ్డ గుజరాత్

టాస్ గెలిచి బ్యాటింగ్ తీసుకున్న ఫలితం సున్నా

20 ఓవర్లలో కేవలం 135 పరుగుల మాత్రమే లభ్యం

లక్నో,ఏప్రిల్22(సమ సమాజం): గుజరాత్ టైటాన్స్ జట్టు పేలవ ప్రదర్శన చేసింది. తన ప్రత్యర్థి లక్నో సూపర్ జెయింట్స్ ముందు స్వల్ప లక్ష్యాన్ని ఉంచింది. పిచ్ బ్యాటింగ్‌కు అంతగా అనుకూలించకపోవడంతో భారీ స్కోరు చేయలేకపోయింది. నిర్ణీత 20 ఓవర్లలో ఆ జట్టు కేవలం 135 పరుగులు మాత్రమే చేయగలిగింది. లక్నో ముందు 136 పరుగుల లక్ష్యాన్ని ఉంచింది. గుజరాత్ బ్యాటర్లతో ఓపెనర్ వృద్ధిమాన్ సాహా (47, 6 ఫోర్లు), కెప్టెన్ హార్దిక్ పాండ్యా (66, 4 సిక్సులు, 2 ఫోర్లు) మాత్రమే రాణించారు. మిగతా బ్యాటర్‌లలో విజయ్ శంకర్ (10, ఒక ఫోర్) మాత్రమే రెండంకెల స్కోరు చేశాడు. గిల్ పరుగుల ఖాతా తెరుకుండానే ఔటయ్యాడు. అభినవ్ మనోహర్ (3), డేవిడ్ మిల్లర్ (6), రాహుల్ తెవాటియా (2) పూర్తిగా విఫలమయ్యారు. ఇక లక్నో బౌలర్లలో కృనాల్ పాండ్యా, మార్కస్ స్టోయినిస్ చెరో రెండు వికెట్లు తీసుకున్నారు. అమిత్ మిశ్రా, నవీన్ ఉల్ హక్ ఒక్కో వికెట్ పడగొట్టారు. టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్నపాండ్యా సేన పరుగులు చేయలేకపోయింది. లక్నో బౌలర్ల పదునైన బంతుల నుంచి పరుగులు రాబట్టుకోలేకపోయిన బ్యాటర్లు క్రమం తప్పకుండా పెవిలియన్ చేరారు. ఫలితంగా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్ల నష్టానికి గుజరాత్ 135 పరుగులు మాత్రమే చేసి ప్రత్యర్థికి స్వల్ప లక్ష్యాన్ని నిర్దేశిరచింది. లక్నో బౌలర్లు నవీన్ ఉల్ హక్, కృనాల్ పాండ్యా, మార్కస్ స్టోయినిస్ ఈ మ్యాచ్‌లో ఉత్తమ గణాంకాలు నమోదు చేశారు. పరుగుల విషయంలో పొదుపు పాటిస్తూనే క్రమం తప్పకుండా వికెట్లు తీస్తూ గుజరాత్ బ్యాటింగ్ ఆర్డర్‌ను దెబ్బతీశారు. గుజరాత్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా 50 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్లతో 66 పరుగులు చేసి టాప్ స్కోరర్‌గా నిలవగా ఓపెనర్ వృద్ధిమాన్ సాహా 37 బంతుల్లో 6 ఫోర్లతో 47 పరుగులు చేశారు. గిల్ డకౌట్ కాగా, అభినవ్ మనోహర్ 3, విజయ్ శంకర్ 10, డేవిడ్ మిల్లర్ 6 పరుగులు చేశారు. తెవాటియా 2 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు. లక్నో బౌలర్లలో కృనాల్ పాండ్యా, మార్కస్ స్టోయినిస్ చెరో రెండు వికెట్లు తీసుకోగా, నవీన్ ఉల్ హక్, అమిత్ మిశ్రా చెరో వికెట్ తీసుకున్నారు.







# పాజిటివ్ బజ్‌తో దూసుకెళ్తున్న విరూపాక్ష



సాయి ధరమ్ తేజ్ నటించిన 'విరూపాక్ష' మొదటి రోజు మంచి పాజిటివ్ టాక్‌తో నడిచింది. ఈ సినిమా దర్శకుడు కార్తీక్ దండు , అలాగే నిర్మాత బి.వి.ఎస్.ఎన్. ప్రసాద్‌లు ఈ సినిమా మీద చాలా నమ్మకంగా వున్నారు, అందుకే ఈ సినిమా హిట్ అవుతుందని విడుదలకి ముందు నుంచీ చాలా గట్టిగా చెప్పారు. వాళ్ళు అనుకున్నట్టుగానే ఈ సినిమా మొదటి రోజు ఓపెనింగ్స్ సాయి ధరమ్ తేజ్ కెరీర్ లో బెస్ట్ అయ్యే విధంగా వచ్చాయి. ఇందులో సంయుక్త మీనన్ కథానాయకురాలు కాగా, ఆమెకి మంచి పేరు వచ్చింది. సాయి ధరమ్ తేజ్, యాక్సిడెంట్ నుండి కోలుకున్నాక చేసిన మొదటి సినిమా ఈ 'విరూపాక్ష' దీనికి కథనం అగ్ర దర్శకుడు సుకుమార్ అందించటం విశేషం. ఈ సినిమా మార్నింగ్ షోస్ కి అంత లేకపోయినా, బాగుంది అన్న మాట మొత్తం పాకిపోయింది. ఇంక ప్రేక్షకులు మధ్యాహ్నం ఆట నుండి ఈ సినిమాని విరగబడి చూడటం మొదలెట్టారు. మొదటి రోజు ఈ సినిమా రూ. 10 కోట్ల గ్రాస్ రాబట్టగా, డిస్ట్రిబ్యూషన్ షేర్ రూ 5.8 కోట్లు వసూల్ చేసిందని ట్రేడ్ అనలిస్ట్స్ చెపుతున్నారు. ఇది సాయి ధరమ్ తేజ్ కెరీర్ లో హైయెస్ట్ మొదటి రోజు కలెక్షన్ అని కూడా అంటున్నారు. అదీ కాకుండా ఈ శని ఆదివారాలు ఇంకా ఈ సినిమా బుకింగ్స్ బాగున్నాయి, మొదటి రోజు కన్నా ఈ రెండు రోజులు ఇంకా ఎఎక్కువ రెవిన్యూ వచ్చే అవకాశం కూడా వుంది అని ట్రేడ్ అనలిస్ట్స్ అంటున్నారు.ఈ సినిమా విడుదలకి ముందు రూ.25 కోట్ల బిజినెస్ చేసిందని, ఈ వారాంతం, అలాగే రానున్న మూడు నాలుగు రోజుల్లో ఇదే హవా కొనసాగితే తొందరగానే బ్రేక్ ఈవెన్ అవుతుంది అని కూడా అంటున్నారు. 'విరూపాక్ష' సినిమా ఒక కొత్త జానర్ లో దర్శకుడు కార్తీక్ దండు తీసాడు. ఈ సినిమా క్షుద్రశక్తులు, అతీంద్రీయ శక్తులు, చేతబడి లాంటి వాటి మీద ఉంటుంది. దీనికి నేపథ్య సంగీతం, ఛాయాగ్రహణం ఎంతో ఉపకరించి ఈ సినిమాని మంచి హిట్ సినిమాగా తీర్చి దిద్దాయి. సాయి ధరమ్ తేజ్ నటన, అలాగే చివరి 20 నిముషాలు సంయుక్త మీనన్ నటన ప్రతిభతో సినిమా ప్రేక్షకులను కట్టి పడేసింది అని అందువల్ల ఈ సినిమా సూపర్ హిట్ అయ్యే ఛాన్సెస్ ఉన్నాయని అంటున్నారు.

# ఆదిపురుష్ నుంచి జైశ్రీరామ్

## లిరికల్ సాంగ్ విడుదల చేసిన చిత్రబృందం




ఆదిపురుష్ నుంచి జైశ్రీరామ్.. అంటూ ఓ లిరికల్ మోషన్ పోస్టర్‌ను రిలీజ్ అయ్యింది. చార్‌ధామ్ వెళ్లలేకపోతున్నారా.. ప్రభువు శ్రీరామ్‌ను స్మరించుకుంటే చాలు' అంటూ ప్రభాస్ దీనికి క్యాప్షన్ ఇచ్చాడు. ఈ సినిమా నుంచి విడుదలైన ప్రభాస్ కొత్త పోస్టర్‌కు సైతం మంచి రెస్పాన్స్ వస్తోంది. ఇప్పటివరకు విడుదల చేసిన లుక్స్ కన్నా ఇది పవర్ఫుల్ లుక్ అంటూ ఫ్యాన్స్ సంబరపడిపోతున్నారు. ఓం రౌత్ దర్శకత్వంలో వస్తోన్న ఈ సినిమాలో ప్రభాస్, కృతి సనన్ సీతారాములుగా కనిపించనున్నారు. జూన్ 16న సినిమా విడుదలకు సిద్ధమవుతోంది. ప్యాన్ ఇండియా చిత్రం 'ఆదిపురుష్' ఓంరౌత్ దర్శకత్వంలో టీ సిరీస్ భూషణ్‌కుమార్ ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. ఈ చిత్రానికి సంబంధించి 'జై శ్రీరాం' అంటూ సాగే లిరికల్ సాంగ్‌ను ఐదు భాషల్లో విడుదల చేశారు. సంగీత ద్వయం అజయ్-అతుల్ స్వరపరిచిన ఈ గీతాన్ని హిందీ, తమిళ్, తెలుగు, మలయాళం, కన్నడ భాషల్లో విడుదల చేశారు. భక్తి పాటలు కంపోజ్ చేయడంలో ది బెస్ట్ అనిపించుకున్న ఈ మ్యూజికల్ ద్వయం మరోసారి అద్భుతమైన ట్యూన్ తో ఆకట్టుకున్నారు. అలాగే మోషన్ పోస్టర్‌ను ట్విట్టర్ వేదికగా ఆవిష్కరించిందీ చిత్ర బృందం. జైశ్రీరాం.. జైశ్రీరాం.. జైశ్రీరాం.. రాజారామ్' అంటూ సాగే 60 సెకెన్ల లిరికల్ సాంగ్‌ను విడుదల చేశారు. ప్రస్తుతం ఈ పాట నెట్టింట హల్‌చల్ చేస్తోంది.

# మామా మశ్చీంద్ర టీజర్ విడుదల

సుదీర్ బాబు హీరోగా నటించిన సినిమా.. మామా మశ్చీంద్ర టీజర్‌ను శనివారం చిత్ర బృందం లాంచ్ చేసింది. ఈ సినిమాలో సుదీర్ బాబు ట్రిపుల్ రోల్ లో రాబోతున్నాడు. యాంగర్, లవర్ బాయ్, ఫ్యాట్ బాయ్ రోల్స్ తో ఈ సినిమాలో అలరించబోతున్నాడు. టీజర్ లోని పాత్రల ప్రకారం కళ్యాణ్ రామ్ నటించిన అమిగోస్ షేడ్స్ ఉన్నాయి. కానీ, కథాంశం మాత్రం కాస్త భిన్నంగా కనిపిస్తోంది. ఈ సినిమాను శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పీ నిర్మించారు. చైతన్ భరద్వాజ్ సంగీతం అందించాడు. నటుడు దర్శకుడిగా మంచి పేరు తెచ్చుకున్న హర్షవర్ధన్ ఈ సినిమాకు దర్శకత్వం వహిస్తున్నారు. ఈ సినిమాలో సుధీర్ బాబు ట్రిపుల్ రోల్ చేస్తున్నాడు. అయితే రెండు గెటప్ లలో డీ-గ్లామ్ లుక్స్ లో కనిపించిన సుధీర్.. మూడో లుక్ లో డీజేగా తన రిథమ్ తో మనసుల్ని దోచుకునేలా ఉన్నారు.తెలుగుతో పాటు హిందీ భాషల్లో రూపొందు తున్న ఈ సినిమాకు సంబంధించిన టీజర్ ను ఈరోజే విడుదల చేశారు. అయితే అందులో సుధీర్ బాబు అదిరిపోయే లుక్కులో కనిపించారు. టీజర్ ప్రారంభమయ్యే ముందు సుధీర్ బాబు వాయిస్ తో.. 'దేవుడు అడిగాడట.. నన్ను చేరాలంటే ఏడు జన్మలు నాకు భక్తుల్లా బతుకుతారా మూడు జన్మలు శత్రువుల్లా బతుకుతారా అని.. ఏడు జన్మలు నీకు దూరంగా ఉండే కన్నా మూడు జన్మల రాక్షస బతుకే మిన్నా అని దేవతలే కోరుకున్నారట' అంటూ కొనసాగుతుంది. వేగం ఎక్కువైతే ఆగం అవుతవు కాకా కిక్కు కోసం ఉరికితో కక్కుతవ్ అంటూ సుధీర్ చెప్పే డైలాగ్ లు అదిరిపోయాయి. అలాగే గర్ల్ ఫ్రెండ్ పక్కను ఉంటే ఎవ్వడైనా రాముడే అని చెప్పే డైలాగ్ కూడా అందిరినీ ఆకట్టుకుంటోంది. టీజర్ చూస్తుంటేనే ఇదేదో వెరైటీ కాన్సెప్ట్ తో తెరకెక్కిన యాక్షన్ ఎంటర్‌టైనర్ అని అర్థం అవుతోంది. అయితే ఈ చిత్రానికి చైతన్ భరద్వాజ్ సంగీతం అందిస్తున్నారు.మారుతీ దర్శకత్వంలో వచ్చిన ప్రేమ కథా చిత్రమ్ తో తెలుగు సినీ ఇండస్ట్రీలో అడుగు పెట్టాడు నాగ సుధీర్ బాబు. మొదటి సినిమాతోనే బ్లాక్ బస్టర్ హిట్టు కొట్టిన ఈయన.. ఆ తర్వాత కూడా చాలా చిత్రాలే చేశారు. కానీ ఏ ఒక్కటి కూడా పెద్దగా పేరు తెచ్చిపెట్ట లేకపోయాయి. సమ్మోహనం సినిమాతో మంచి క్రేజ్ తెచ్చుకున్నా.. బాక్సాఫీసు వద్ద భారీ వసూళ్లను రాబట్టలేకపోయింది. ఇటీవలే భారీ అంచనాల మధ్య హంట్ సినిమాతో వచ్చారు. కానీ ఆ సినిమా కూడా సుధీర్ బాబుకు నిరాశే మిగిల్చింది. మరి ఈసారి ట్రిపుల్ రోల్ లో రాబోతున్న ఈ చిత్రం అయినా ప్రేక్షకులను ఆకట్టుకొని హిట్టుగా నిలుస్తుందో లేదో తెలియాలంటే ఇంకా కొంత కాలం ఆగాల్సిందే.




Edited, Printed, Published & owned by **GOSUKONDA PRUDHVIRAJU**, Published From, H.No. 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, TELANGANA,
Printed at **Panidhar PUBLICATIONS**. H.NO: 6-17, VI:PALIVELA, MANDAL:MUNUGODE, DIST: NALGONDA - 508244, Editor: **GOSUKONDA PRUDHVIRAJU**,
RNI.TELTEL/2016/ 73311, Cell:8464816456 Email: samasamajamdaily@gmail.com, Website: www.samasamajam.in